

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,16 మే 2025

8 పేజీలు


## జాతీయ రహదారుల నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతంచేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ) , రెవెన్యూ, సర్వే, ఏపీఈపీడీసీఎల్, పోలవరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి 216 కాకినాడ – కత్తిపూడి, కాకినాడ పోర్టు– , అచ్చంపేట – సామర్లకోట, వాకలపూడి – అన్నవరం వరకు నిర్మించనున్న జాతీయ రహదారులు,

- తరువాయి 2లో..

## పండగ వాతావరణంలో 18వ తేదీన

# కాకినాడ సిటీ నియోజకవర్గ మినీ మహానాడు



**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మే 18వ తేదీ ఆదివారం ఉదయం 10.00గంటలనుండి స్థానికసూర్యకళామందిరం నందుపండగ వాతా వరణంలో కాకినాడ సిటీ నియోజకవర్గ మినీ మహానాడు సమావేశం నిర్వహించబడుతుందని కాకినాడ సిటీశాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సూర్యకళా మందిరం నందు నిర్వహించు కాకినాడ సిటీ నియోజకవర్గం మినీ మహానాడు

- తరువాయి 2లో..

## ప్రజలు ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం

# అధిక ప్రాధాన్యం

**- నగరంలో ఇప్పటి వరకు 85 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.కోటి 47 లక్షల సహాయం అందించడం జరిగింది -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషిక్యూచేస్తోందని,విద్యకు,వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం లో రూ. 1,25,000 విలువ చేసే సీఎం సహాయ నిధి (ఎల్ఓసి) చెక్కులను లబ్దిదారునకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతోమాట్లాడుతూరాజమండ్రిసిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 85 మందికి రూ.కోటి 47 లక్షల మేర సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికసహాయం అందచేశామన్నారు.

- తరువాయి 2లో..

## ఏజెన్సీ ప్రాంతాల్లో

# నాటు సారా నిర్మూలించాలి

**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో నాటు సారా నిర్మూలించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మారేడుమిల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల పరిషత్ కార్యాలయాన్ని, ఎపిఆర్ బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నాటు సారా వలన అనేకమంది అనారోగ్యంతో బాధపడుతూ కొంతమంది చనిపోవుతున్నారన్నారు. ఏజెన్సీలోని ఏడు మండలాల పరిధి గ్రామాలలో నాటుసారా తయారుచేసినా, నాటుసారాతరలించినా,నాటుసారా అమ్మినా చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాటుసారానిర్మూలించే విధంగా పోలీస్ అధికారు లకు,ఎక్సైజ్‌శాఖఅధికారులకురెవెన్యూశాఖ అధికారు లకు నాటు సారా నిలువురించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.నాటు సారా తయారుచేసినా,అమ్మినా,తరలించినవ్యక్తులుపై చట్ట పరంగా ప్రభుత్వంచర్యలు తీసుకోవడం జరుగుతుం దని ప్రతిగ్రామంలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ప్రాజెక్ట్ అధికారి ఆదేశిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఓపి పేషెంట్లు ఎంతమంది ఉన్నది, ఎంతమందిగర్భిణీస్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు

- తరువాయి 2లో..

## ధాన్యం గిట్టుబాటు ధరల కల్పనకై

# కృషి చేయాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియలోఆరుగాలం శ్రమించి పండించిన రైతులను అన్ని విధాలుగా అండగా నిలిచి ప్రభుత్వ టార్గెట్‌తో పాటు బహిరంగ మార్కెట్‌ను ప్రోత్సహిస్తూ గిట్టుబాటు ధరల కల్పనకై కృషి చేయాలని ప్రక్రియలో రైతాంగా నికి సహకరించని సిబ్బందిపై తీవ్రమైన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి హెచ్చరించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయశాఖ సహాయ సంచాలకు లు మండల వ్యవసాయ అధికారులుతో సమావేశం నిర్వహించిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతుల నుండి వస్తున్న ఫిర్యాదులపై ఆమె చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత శ్రద్ధతో వ్యవసాయ అధికారులు కీలక భూమిక పోషిస్తూ ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు అండగా నిలిచి ఎటువంటి ఫిర్యాదులు ఉత్పన్నం కాకుండావ్యవసాయఅధికారులు, సచివాల య వ్యవసాయ సహాయకులు పూర్తి సమన్వయం వహించి ప్రభుత్వ టార్గెట్ స్థానిక ఉత్పత్తులలో 49 శాతమే ఉన్నందున బహిరంగ మార్కెట్‌ను మిల్లర్ల సమన్వయంతో అన్ని విధాల ప్రోత్సాహాన్ని అందించి గిట్టుబాటుధరలు కల్పనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత ఏడాది రబీ సీజన్లో పండిన ఉత్పత్తులలో 64% ప్రభుత్వ కొనుగోలు లక్ష్యంగా 1,64,000 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అప్పట్లో బహిరంగ మార్కెట్ ద్వారా4.5 లక్షల మెట్రిక్ టన్నుల మేర గిట్టుబాటు ధరలు పొందడం జరిగిందన్నారు. ఆ దిశగానే ప్రస్తుతసీజన్లోకూడా మిల్లర్లు సమన్వయంతో బహిరంగ మార్కెట్‌ను

- తరువాయి 2లో..

# త్వరలో లాంచ్ కానున్న స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 4 స్మార్ట్ ఫోన్ ఐక్యూ నియో 10

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన నూతన ఐక్యూ నియో 10 స్మార్ట్ ఫోన్‌ను మే 26, 2025న భారత్ లో విడుదల చేయనుంది. ప్రధానంగా మల్టీటాస్కింగ్ యువ ప్రొఫెషనల్స్ మరియు ప్రారంభ జాబ్బర్లను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ నియో 10 ఈ విభాగంలో భారతదేశం యొక్క వేగవంతమైన స్మార్ట్ఫోన్, ఇది ఫ్లాగ్షిప్-స్థాయి పనితీరు, సృజనాత్మకత మరియు వేగాన్ని డ్యూయల్ చిప్ శక్తితో అందిస్తుంది. ఫ్లాగ్షిప్-గ్రేడ్ వేగం మరియు సామర్థ్యాన్ని అందించే స్నాప్డ్రాగన్ 8ఎస్ జెన్ 4 ప్రాసెసర్ను కలిగి ఉన్న భారతదేశపు మొదటి స్మార్ట్ఫోన్ ఇది. ఐక్యూ యొక్క యాజమాన్య సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ 1తో జతచేయబడిన ఇది 2.42 మిలియన్లకు పైగా ఆకట్టుకునే ANTU బెంచ్ మార్క్ స్కోరును కలిగి ఉంది,ఇదిదాని విభాగంలో అంచనాలను పునర్నిర్వచించింది. 7000 ఎంఎం2 వేపర్ కూలింగ్ ఛాంబర్‌తో స్మార్ట్‌ఫోన్‌లో సెగ్మెంట్ యొక్క 144 ఎఫ్పిఎస్ గేమింగ్ మాత్రమే ఉంది. నియో10 కేవలం 0.809 సెంటీమీటర్ల మందంతో 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో భారతదేశపు స్లిమ్ స్మార్ట్ఫోన్. 120 వాట్ల ఫ్లాష్ఛార్జ్తో కలిపి, ఇది నిరంతరం పని మరియు వారి రోజువారీ జీవితాన్ని నావిగేట్ చేసే వినియోగదారులకు మద్దతు ఇస్తుంది. మేక్ ఇన్ ఇండియా'కు ఐక్యూ ఇచ్చిన నిబద్ధతను కొనసాగిస్తూ, ఐక్యూ నియో 10ను వివోగ్రేటర్ నోయిడా ప్లాంట్లో తయారు చేయనున్నారు. అలాగే, తన విలువైన కస్టమర్లకు ఇబ్బంది లేని అమ్మకాల అనంతర సేవా అనుభవాన్ని నిర్ధారించడానికి, ఐక్యూ వినియోగదారులు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 670ం కంపెనీ యాజమాన్యంలోని ఏదైనా సేవా కేంద్రాలను సందర్శించవచ్చు.

# దేశ భక్తుల భారీ ర్యాలీ

## 17వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు తిరంగా యాత్ర వేదిక రాజమండ్రి పుష్కర్ ఘాట్ - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా "ఆపరేషన్‌సింధూర్" ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేశాం. ఇది మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారానికి నిదర్శనంగా నిలిచిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

ఈ సందర్భంగా మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి సమర్ధన తెలియజేస్తూ.. తిరంగా యాత్ర మే 17 వ తేదీ సాయంత్రం 4 గంటలకి పుష్కర్ ఘాట్ వద్ద నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి , ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. తిరంగా యాత్ర రాజమండ్రి పుష్కర్ ఘాట్ నుంచి ప్రారంభమై.. కోటగుమ్మం సెంటర్ - మెయిన్ బజార్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు సాగుతుంది అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### తిరుమల శ్రీవారి సేవలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) దంపతులు..



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్‌కార్పొరేషన్‌డైరెక్టర్‌కొత్త వెంకటేశ్వర రావు (కొండబాబు) మాధురి రత్న ఆండాళ్ దంపతులు వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలోస్వామివారిని దర్శించుకుని స్వామి వారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్న వారికి రంగనాయకుల మండపంలో వేద పండితులు శేష వస్త్రం కప్పివేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజక వర్గం అభివృద్ధికోసంఅహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూగారి పైన జగ్గంపేట నియోజకవర్గ ప్రజలపైన ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నమని తెలియజేశారు.

# ధాన్యం గిట్టుబాటు ధరల కల్పనకై కృషి చేయాలి

మొదటిపేజి తరువాయి

ప్రోత్సహించి గిట్టుబాటు ధరలను కల్పించాలన్నారు. సచివాలయ వ్యవసాయ సహాయకులు క్షేత్ర స్థాయిలో బహిరంగ మార్కెట్‌ను ఆశ్రయించేలా తోడ్పాటును అందించాలన్నారు. ప్రభుత్వం రారైస్ సంబంధించి 1:2 పద్ధతిలో బ్యాంక్ గ్యారంటీలను సడలించిందని, బాయిలర్ రైస్‌విషయంలో మరింతగా 1:3పద్ధతిని బ్యాంక్ గ్యారెంటీలను సడలించి బహిరంగ మార్కెట్‌ను ప్రోత్సహించేలా ఒప్పందాన్ని మిల్లర్లతో కుదుర్చుకుందన్నారు. ఆ దిశగా వ్యవసాయ అధికారులు రైతాంగాన్ని ఒప్పించి గిట్టుబాటు ధరలు కల్పనకు పాటుపడాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతు సేవా కేంద్రాల వారీగా పంటలు విస్తీర్ణం, పంట నూర్పుళ్ళు, ప్రభుత్వ టార్గెట్లు సాధన మిగిలిన టార్గెట్లు బహిరంగ మార్కెట్లో ఎంత పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేసింది వివరాలను రోజువారీగా ఆన్లైన్లో పొందుపరిచి సమర్పించాలని ఆదేశించారు. నిజమైన రైతులకు న్యాయాన్ని చేకూర్చే విధంగా అధికార యంత్రాంగం ముందడుగు వేయాలన్నారు. ప్రస్తుతం ధాన్యంకొనుగోలులోఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరల టార్గెట్లను పెంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. రైతుసేవా కేంద్రాల వారీగా ఇప్పటి వరకు సాధించిన లక్ష్యాలను పరిగణనలో తీసుకొని డిమాండ్ తక్కువగా ఉన్న చోట్ల ఉన్న టార్గెట్‌ను తగ్గించి ఆటార్గెట్‌ను డిమాండ్ ఎక్కువగా ఉన్న చోటుకు సర్దుబాటు చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు ధాన్యం స్థానిక వినియోగం, స్టోరేజ్, ఓపెన్ మార్కెట్ వంటి డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ నివేదికను అందించాలన్నారు. రోజువారీగా ధాన్యాన్ని ప్రభుత్వ టార్గెట్‌కు, బహిరంగ మార్కెట్‌కు ఎంత పరిమాణంలో కొనుగోలు చేసి సేకరిస్తున్నది వివరాలనువిడివిడిగా కచ్చితంగా పొందుపరిచి సమర్పించాలన్నారు. కేవలం ప్రభుత్వ టార్గెట్ మాత్రమే కాకుండా అన్ని కోణాలలో బహిరంగ మార్కెట్ ను విశ్లేషించి ఖచ్చితమైన సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతుల నుండి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రైతాంగానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కుమారి ఎం.బాలసరస్వతి, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఏడీలు నాగేశ్వరరావు, వెంకట రామారావు, పౌరసరఫరాల సహాయమేనేజర్ నాగేశ్వరరావు, ఎంఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మొదటిపేజి తరువాయి

నిర్మాణ దశలో ఉన్నరహదారల పనులపురోగతి,ఇతర భూసేకరణ, టెండర్లు ప్రక్రియలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతంచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాలపై ప్రత్యేకదృష్టి పెట్టినందున రెవెన్యూ, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజనీరింగ్ అధికారులు, సర్వే,విద్యుత్తుశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తిచేసిటెండర్ల ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఎన్.హెచ్.ఎ.ఐ పీడీ డీ.సురేంద్ర, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద, వివిధ మండలాల తహసీల్దార్లు ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో 18వ తేదీన కాకినాడ సిటీ నియోజకవర్గ మినీ మహానాడు

మొదటిపేజి తరువాయి

మరియు కడప నందు 27, 28, 28 తేదీలలో నిర్వహించు మహానాడు కార్యక్రమాలపై గురువారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్వగృహం నందు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపద్యక్షులు శ్రీనందమూరి తారక రామారావు గారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా మే 26, 28, 29 తేదీలలో రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతం నందు అత్యంత వైభవంగా మహానాడు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మహానాడుకు ప్రతి నియోజకవర్గము నందు మినీ మహానాడు నిర్వహించడం జరుగుతుందని, మినీ మహానాడు సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు ఈకార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదులు సాయిబాబా, బచ్చు శేఖర్, పలివెల రవి అనంత కుమార్, చింత పేర్రాజు, పంతాడి రాజు, అంబటి చిన్న, తుమ్మల సునీత, పీర్ల లక్ష్మీ ప్రసన్న, రాణి, బంగారు సత్యనారాయణ, గాది శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

మొదటిపేజి తరువాయి

కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి,వైద్యానికి అధికప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రప్రజలంతాఆరోగ్యంగాఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు ఇటువంటి వారి విషయంలో నిర్లక్ష్యం వైఖరి చూపిందన్నారు. ఇంకా నగరంలో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారు 82 మంది ఉన్నారని, అర్హత కలిగిన అందరికి రెండు నెలల్లోనే సిఎమ్ఆర్ఎఫ్ నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తనవంతు కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో నాటు సారా నిర్మూలించాలి

మొదటిపేజి తరువాయి

ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. అనంతరం ఏపీఆర్ బాలుర ఆశ్రమం పాఠశాలలో పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల నుండి జరగబోవు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించే కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఈకేంద్రంద్వారా ఎంతమంది హాజరవు తున్నది ఆయన ఆరాతీశారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులతో అర్థమయ్యేరీతిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వెంట తాసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో శ్రీనివాస్ విశ్వనాథ్, వైద్యాధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధత పరిశీలనకు మాక్ డ్రిల్





కాకినాడ,మేజర్‌న్యూస్ : అగ్ని ప్రమాదాలు సంభవించడం, భవనాలు కూలడం వంటి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా రక్షణ, సహాయ యంత్రాంగ సంసిద్దత పరిశీలనకు రేపు ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సూచించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఎమర్జెన్సీ ఆపరేషన్స్ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ సూచనల కనుగుణంగా ఆకస్మికంగా భవనాలు కుప్పకూలడం, అగ్ని ప్రమాదాలు, ఏసీలు, ఫ్రిజ్జుల వల్ల ప్రమాదాలు జరిగినట్లయితే సివిల్ డిఫెన్స్ ప్రిపేర్డ్ నెస్ వ్యవస్థ ద్వారా పౌర రక్షణకు తక్షణం స్పందించేందుకు వివిధ శాఖల సమన్వయంతో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యం, రవాణా, పౌరసరఫరాలు, విద్యుత్, పశు సంవర్ధక, పంచాయితీ, విద్యా శాఖల సమన్వయంతో ఈ డిఈఓసి పనిచేస్తుందని, విపత్తు సమయాల్లో చేపట్టవలసిన ప్రామాణిక రక్షణ, సహాయక చర్యలను ఆయా శాఖలకు నిర్ధేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు భవనాలు కులడం, అగ్ని ప్రమాదాలు, ఏసీలు, ఫ్రిజ్జుల వల్ల ప్రమాదాలు జరిగినపుడు తక్షణ స్పందించడంలో డిఈఓసి సమర్ధత, సంసిద్ధతలను పరిశీలించేందుకు ఈ నెల 16వ తేదీ ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో సమన్వయ శాఖల ఆధ్వర్యంలో మాక్ డ్రిక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని అందుకు సంబంధిత శాఖలు సంసిద్ధంగా ఉండాలని డిఆర్ఓ అన్నారు. ఈ మాక్ డ్రిల్‌లో ఒక సీన్ క్రియేట్ చేసి సహజంగా జరిగిన సంఘటనలో అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, ఎన్‌డిఆర్ఎఫ్ టీములు ఏ విధంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటారో కళ్లకు కట్టినట్లు చూపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా నిర్వహించే వివిధ అంశాలపై ఆయా శాఖలకు ఆయన సూచనలు జారీ చేసారు. మాక్ డ్రిల్ లో పరిశీలించిన అంశాల ఆధారంగా రక్షణ, సహాయ వ్యవస్థలను మరింత దృఢం చేయడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు.

ఈ సమావేశంలో డిఈఓసి నోడల్ అధికారి, లాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్డిసి డి.భారతి, అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి సుబ్బారావు, డిపిఓ రవికుమార్, డిటిసి కె.శ్రీధర్, పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వరరావు, ఎస్డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు అపూర్వ స్పందన



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఎంపీ సానా సతీష్ బాబు ఆధ్వర్యంలో 35 మంది బిటెక్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్రంట్ ఎండ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమానికి సంబందించిన మొదటి బ్యాచ్ 35 మంది అభ్యర్థుల ఎంపిక పూర్తి అయినది అని ఈ కార్యక్రమం కోసం దాదాపు 500 మంది రిజిస్టర్ చేసుకోగా వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా 35 మందిని ఎంపిక చేసాము అని తెలియజేసారు. ఈ పైలట్ బ్యాచ్ ఒక గొప్ప లక్ష్యానికి తొలి అడుగు ు యువతకు అత్యాధునిక ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీలలో నైపుణ్యాన్ని అందించి, పరిశ్రమలకు కావాల్సిన నిపుణులను తయారుచేయడం, మరియు ప్రాంతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుంది అని సానా సతీష్ నమ్మకం, అందుకని దాదాపు మూడు నెలలపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని తన సొంత ఖర్చులతో పూర్తిగా ఉచితంగా అందించనున్నారు.

# ఆదిత్యలో ఘనంగా కాటన్ 222వ జయంతి



– డైరెక్టర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి

**గండేపల్లి, మేజర్ న్యూస్** : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నందు సర్ అర్ధన్ కాటన్ 222వ జయంతి పురస్కరించుకొని విగ్రహానికి డిప్యూటీ ప్రో.ఛాన్సలర్. డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.ఎం.ఎస్.రెడ్డి మాట్లాడుతూ డొక్కల కరవుతో డెల్టావాసులు పొట్టచేత పట్టుకుని వలసలు పోయే పరిస్థితుల్లో.. బీడు భూములను బంగారం పండే మాగాణులుగా మార్చిన మాంత్రికుడు.. నీటితో నేలరాతను మార్చి అన్నదాతగా మారిన అపర భగీరథుడు.. ధవళేశ్వరంలో ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన.. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి జిల్లాల వాసులకు నిత్య స్మరణీయుడని అన్నారు. తెలుగు జాతితో నిత్యం పూజలందుకుంటున్న మహనీయుల్లో తొలి వరసలో ఉన్నారు కాటన్. తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన స్మృతులు పదిలం. ఎక్కడో బ్రిటీష్ గడ్డపై 15 మే 1803లో పుట్టి, ఉద్యోగరీత్యా వారికి పరాయిదేశమైన, మనదేశానికి వచ్చి... ఇక్కడి పేదలు పడుతున్న కష్టాలకు చలించి ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేయడమే కాకుండా మన ప్రాంతాలను ధాన్యాగారాలుగా మార్చిన కృషీవలుడని,అందుకే కుగ్రామాల్లోసైతం ప్రజలు ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసుకొని నిత్యం పూజించు కుంటారుఆయన పేరునస్వచ్ఛందసేవాసంస్థలు స్థాపించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానం ఏ మాత్రం అందుబాటులో లేని రోజుల్లో రెండు జిల్లాల పరిధిలో ఆనకట్టను, కాలువల వ్యవస్థలను కేవలం అయిదేళ్ల వ్యవధిలో పూర్తి చేసి భావి ఇంజినీర్లకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు.గోదావరి ఉన్నంతవరకూ గోదావరి జిల్లావాసుల హృదయాలలో కాటన్ నిలిచిపోతారనికొనియాడారు.ఈకార్యక్రమంలో డీన్.వి. సత్య నారాయణ,గ్రంథాలయ విభాగాధిపతి కె.అశోక్ కుమార్, ఎం.డి. కలీషా, ఫిజికల్ డైరెక్టర్ రాంబాబు, ఏ.సుభాకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాపాడుకోవడానికే 'మే 20న' సార్వత్రిక సమ్మె




**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసమేనని కావున కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో దారపురెడ్డి క్రాంతికుమార్ అధ్యక్షతన సమ్మె సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మే 20వ తేదిన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందని, దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు చింతల సత్యనారాయణ, దాడి బేబి, గునూరు రమణ, వడ్డి సత్యనారాయణ, దూసారి శ్రీను, స్నేహలత, కరక సుబ్బలక్ష్మీ, సూరిబాబు, రమణ, భద్రరావు, భూదేవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్

– ఇరిగేషన్ ఇఇ శేషగిరిరావు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** : నీటి వనరులు సమర్ధవంతంగా వినియోగించి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసిన అపర భగీరధుడు సర్ ఆర్ధర్ కాటన్ అని ఏలేరు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శేషగిరిరావు అన్నారు. గురువారం సర్ ఆర్ధర్ కాటన్ 222వ జయంతి సందర్భంగా ఏలేరు ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం ఆవరణలో కాటన్ విగ్రహానికి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సర్ ఆర్ధర్ కాటన్‌ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సిహెచ్.వి.వి.సత్యనారాయణ, పి.వి.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ, మాధూరి దేవి,ఎ.బాల, రామగీత, పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనంపై వగాహన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు సూచనల మేరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం ఉపాధ్యాయులు బాలమురళీకృష్ణ, బద్రిరాజు విద్యార్థులకు పుస్తకాలు చదవడం, కథలు చెప్పించడం జరిగింది. దీనిలో భాగంగా చిత్రలేఖనంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించిన 'సమరసతా సేవ' రాష్ట్ర సంయోజక్ ముద్దు సాయిరాం





**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండలంలో గురువారం సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర సహ సంయోజక్ ముద్దు సాయిరాం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా చింతూరు శబరి ఒడ్డున ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో సమావేశం నిర్వహించారు. మండల మహిళా కన్వీనర్ అల్లి కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భరతమాత జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన శ్లోకాలతో ప్రారంభిచారు. ప్రాంత సహ సంయోజక్ ముద్దు సాయిరాం వారి అమూల్యమైన సందేశం ఇస్తూ ధర్మాన్ని రక్షించడం కోసం, ధర్మ రక్షణ కొరకు భగవంతుడు ఆయా కాలాల్లో ఏరూపం అవసరమో ఆ రూపంలో అవతార ఆవిర్భావం చేసి ధర్మ రక్షణ చేస్తున్నారు అని అన్నారు. ఈ కలియుగంలో హిందూ ధర్మానికి, అన్య ధర్మాల వలన జరుగుతున్న నష్టాన్ని ఆపడం కోసమే స్వయంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో 60 మంది స్వామిజీ లు, పీఠాధిపతుల ఆధ్వర్యంలో శ్రీ వారి ఆశీస్సులతో సమరసతా సేవా ఫౌండేషన్ ఏర్పాడడం జరిగింది అని అన్నారు. కావున ధర్మ రక్షణ కోసం సమయం ఇచ్చి పని చేసే కార్యకర్తలు స్వామి అనుగ్రహం తోనే పనిచేయడం జరుగుతుంది అని అన్నారు. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలలో జరిగే పంచ కార్యక్రమాల గురించి,వాటి ఆవశ్యకత వివరించడమైనది. అనంతరం చింతూరు మండలంలో జరుగుతున్న ఇంటింటి భగవన్నామ స్మరణ కార్యక్రమం కొరకు ప్రస్తావిస్తూ స్వామిజీలు ఆశించిన ధర్మ కార్యక్రమం జరుగుతున్నందుకు చింతూరు మండల మహిళా కన్వీనర్లకు అభినందనలు తెలియజేసారు. ఈ సమావేశంలో గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ టి.పి.వి.జగన్నాథం, రంపచోడవరం జిల్లా మహిళా కన్వీనర్ సవలం పద్మావతి, చింతూరు ఖండ సంస్కృతి ప్రముఖ్ యర్ర నరసింహారావు, చింతూరు ఖండ ధర్మ ప్రచారక్ కర్రి చిన శ్రీనివాస్, వి.ఆర్.పురం.మండల ధర్మ ప్రచారక్ ముత్యాల రామకృష్ణ, చింతూరు మండల మహిళా కన్వీనర్ అల్లి కృష్ణవేణి, యటపాక మండల మహిళా కన్వీనర్ గంధం జయమ్మ, సంస్థ ద్వారా నిర్మాణం జరిగిన దేవాలయాల అర్చకులు, చింతూరు మండలంలో గల మహిళా కార్యకర్తలు, నాలుగు మండలాల మండల కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ - డాక్టర్ చప్పిడి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు ఆరాధ్యుడు సర్ ఆర్థర్ కాటన్ అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పెనుగుదురు బ్రిడ్జి వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మరామ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు అధ్యక్షతన సర్ కాటన్ జయంతి వేడుక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టల వలననే నేడు ఉమ్మడి గోదావరి జిల్లాలు సస్యశ్యామలమై ఉన్నత స్థానంలో ఉన్నాయన్నారు. 18వ శతాబ్దంలోనే మన స్థితిగతులను అవగాహన చేసుకుని మనకి చాలా మంచిదని ఆ రోజున ఊహించి ధవళేశ్వరం విజ్జేశ్వరం వద్ద భారీ ఆనకట్ట కట్టడం జరిగింది, అలాగే కృష్ణా నదిపై కట్టిన ఆనకట్టపై కూడా ఆయన పాత్ర ఎంతో ఉంది. బ్రిటిష్ ఆర్మీలో ఉంటూ నీటిపారుదల ఇంజనీరుగా అనేక సేవలందించి 1899లో అయినా పరమపదించారు. సుమారు 96 ఏళ్ల పాటు అయినా జీవించారు. మనం ఈరోజు సుభిక్షంగా ఉన్నామంటే సర్దార్ కాటన్ వల్లే అని చెప్పారు. కార్యక్రమంలో దక్షిణ భారత మల్టిపుల్



కౌన్సిల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఆయన ఎప్పుడూ చిరస్మరణీయుడు అని తెలియజేశారు. జిల్లా క్యాబినెట్ కోశాధికారి కిరణ్ కుమార్, జనసేన నాయకులు గంటా నాని తదితర సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఘనంగా బొమ్మి ఇజ్రాయిల్ పుట్టినరోజు వేడుకలు



**అల్లవరం, మేజర్ న్యూస్** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ క్యాంప్ కార్యాలయం నందు ఇజ్రాయిల్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగినవి. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ చే రాజకీయ నాయకులు, పార్టీ అభిమానులు,ఇజ్రాయిల్ అభిమానులు, వివిధ డిపార్ట్మెంట్స్‌కు చెందిన ఉద్యోగస్తులు దుస్సాలువతో, భారీ గజమాలతో ఇజ్రాయిల్ దంపతులను సత్కరించి,భారీ కేక్ కటింగ్ చేయించి, స్వీట్స్ తినిపించి, భారీ బాణాసంచా కాల్చి అత్యంత వైభవంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణము చెందిన ఓల్డేజ్ హెూం నందు బొమ్మి నరసింహ మూర్తి మంగాయమ్మ ట్రస్ట్ ద్వారా ఓల్డ్ ఏజ్ హెూంలో ఉన్న వారందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అనేకమంది ఇజ్రాయిల్ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని దీవించి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో అమలాపురం వైఎస్ఆర్సిపి పార్టీ కోఆర్డినేటర్ పిలిపే శ్రీకాంత్, చెల్లుబోయిన శ్రీనివాసరావు,అల్లవరం ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు, ఒంటెద్ది వెంకయ్య నాయుడు, కొనుకు బాపూజీ,మట్టపర్తి నాగేంద్ర, వేగిరాజు సాయిరాజు, గువ్వల రాజేష్, వంగా గిరిజాకుమారి, సాధనాల శ్రీను, పెయ్యిల రమణ, బడుగు శ్రీనివాసరావు, తోట శ్రీను, సూద గణపతి, పినిపే జయరాజు, కుంచె రమణారావు, రుద్రరాజు సీతారామరాజు, మల్లవరపు శ్రీను, బుంగా ఆనంద శేఖర్, చేట్ల విద్యాసాగర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ డిపార్ట్మెంట్స్ చెందిన ఉద్యోగస్తులు, ఇజ్రాయిల్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎం.కొండయ్యకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.కొండయ్య సిద్ధాంత వ్యాసం "ఎఫెక్టివ్ స్పెక్ట్రం యుటిలైజేషన్ ఇన్ మాసివ్ మిమో సిస్టమ్స్ త్రూ ఆప్టిమల్ పవర్ అలోకేషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎం.కొండయ్య తనసిద్ధాంత వ్యాసాన్ని విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.పద్మజ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఎం.నాగేశ్వరరావుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.నాగేశ్వరరావు సిద్ధాంత వ్యాసం "ఎనర్జీ అవేర్ రూటింగ్ ఇన్ వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్స్ త్రూ మెటా-హ్యూరిస్టిక్ ఆప్టిమైజేషన్ ఆల్గోరిథమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎం.నాగేశ్వరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి.వినయ్ కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## కాటన్ మహాశయుని సేవలు మరువరానివి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : జిల్లాలోని డెల్టా ప్రాంతానికి త్రాగు సాగు నీరు అందించిన అపర భగీరధుడు సర్ ఆర్డర్ కాటన్ మహాశయుని సేవలు మరువ రానివని మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు అన్నారు. ఆయన 222 వ జయంతి వేడుకలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఉన్న కాటన్ విగ్రహానికి మాజీ ఎంపీపీ పి.ఎస్. రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాటన్ మహాశయుడు చేసిన సేవలను కొనియాడారు. ఉభయగోదావరి జిల్లాలో కాలువలు తవ్వి బ్యారేజీ నిర్మించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేసిన కాటన్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాదిరాజు ప్రసాద్ రాజు, చేకూరి రమేష్ రాజు, పేర్చర్ల సుబ్బరాజు, ముదునూరి సత్యనారాయణ రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కార్ఖానాలో విద్యుత్ ఘాతం : వ్యక్తి మృతి

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం కేయన్ రోడ్ లోని దుర్గా స్వీట్స్ తయారీ కేంద్రంలో విద్యుత్ ఘాతంతో ఒక వ్యక్తి మృత్యువాతకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే ఈరోజు ఉదయం కారా?నాలో పని చేసేందుకు వెళ్లిన యువకుడు శేగలా సూరి బాబు (33) అలియాస్ ఏసు కారా?నాలో గ్రైండర్ స్విచ్ వేస్తుండగా షార్ట్ సర్క్యూట్తో స్పృహ తప్పి పడిపోయినాడు. వెంటనే స్పందించిన సిబ్బంది, యాజమాన్యం యేసును ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినారు. కానీ ఆలస్యమైనట్లు యేసు మార్గమధ్యలోనే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సజావుగా పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

**– అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు ఆదేశం**



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఈ నెల 19 నుంచి 28 వరకు జరగనున్న పదో తరగతి సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువిన పదో తరగతి విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె.వెంకటరావు.. రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించి, ఏర్పాట్లపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 29 పరీక్ష కేంద్రాల్లో 5,956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 18 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఈ నెల 19 నుంచి 24 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్సీ), ఓపెన్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగు తుందన్నారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 1151 మంది విద్యార్థులకు 04 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్షా అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డీటీసీ లక్ష్మి కిరణ్, పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, కాంద్రకోట పిహెచ్‌సిలో పెద్దాపురం ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించి, మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రస్తుతం రక్తదానం అత్యంత ప్రధానమని, ప్రతీఒక్కరూ రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని కాపాడాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ శ్రీలలిత, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. జె.ఇ. సతీష్‌కుమార్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, వైద్యులుడా.చంద్రకిరణ్‌బాబు, ఉషాప్రియ దర్శిని, వైద్య సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండలంలోని తిరుపతి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చొక్కా నాగప్రవీణ్, గంగుమళ్ళ స్వాములు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 53 మంది రక్తదానం చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : మండలంలోని రాజవరం గ్రామంలో పోచమ్మ ఆలయం వద్ద పనులు చేస్తూ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు (65) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ జానమంగాయమ్మ ఆంజనేయులు తో కలిసి ఏపీవో విజయ రెడ్డి సంఘటన ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించారు. ఉపాధి కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన విషయాన్ని ఏపీ డి.మల్లికార్జునరావు, ఎంపీడీవో వెంకట్ రామన్ దృష్టికి తీసుకువెళ్లారు.

# ఏసియన్ ఆటో పార్ట్స్, నీమ్రానా స్టీల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

**– ఈనెల 19న నిరుద్యోగులకు జాబ్ మేళా**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : రామచంద్రపురం ఉపాధిభవన్‌లో ఈనెల 19న ఉదయం 9:30 గంటలకు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ "ఆధ్వర్యంలో ఏసియాన్ ఆటో పార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరియు నీమ్రానా స్టీల్ సర్వీస్ సంస్థలలో ఆపరేటర్ పోస్టులకి నియామకాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ అవకాశాలు పురుషులు మరియు మహిళలకి అందుబాటులో ఉన్నాయి. ఏసియన్ ఆటో పార్ట్స్ లో పనిచేయడానికి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ,లేదా డిప్లొమా చదివిన 18 నుంచి 30 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులు. నెల జీతం సుమారు 16,500 నుంచి 18,500 వరకూ ఉంటుంది. నీమ్‌రానా స్టీల్స్ సర్వీసెస్ లో పనిచేయడానికి టెన్త్ నుండి డిగ్రీ వరకు చదివిన 18 నుంచి 32 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులు. నెల జీతం 13200 నుండి 15,500 వరకూ ఉంటుంది. ఎంపిక ఐన వారు రెండు కంపెనీలకు శ్రీసిటీ, తడ, తిరుపతి ప్రాంతాల్లోనే పని చేయాలి. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ మేళాలో పాల్గొవాలని అంతే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# మొబైల్ బుక్ కీపింగ్‌పై అవగాహన



**పెద్దాపురం రూరల్ మేజర్ న్యూస్** : పెద్దాపురం వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయం నందు గురువారం ఎపిఎం శ్రీనుబాబు ఆధ్వర్యంలో మండలంలోని యానిమేటర్లకు మొబైల్ బుక్ కీపింగ్ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతీ సభ్యురాలి యొక్క డేటాను ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఫేస్‌యాప్, డేటా కట్‌ఆఫ్ షీట్‌పై ట్రైనింగ్ బుక్ అప్‌డేట్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాస్, దుర్గాదేవి, జ్ఞానరత్నం, కార్యాలయ సిబ్బంది సూర్య, మండలంలోని యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డెల్టా ప్రాంత ప్రజల హృదయనేత సర్ ఆర్థర్ కాటన్



**–ఎఎంసి మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి**

**అనపర్తి, మేజర్‌న్యూస్** : డెల్టా ప్రాంత ప్రజల హృదయ నేత స్వర్గీయ సర్దార్ కాటన్ అని అనపర్తి ఎఎంసి మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. సర్‌ఆర్థర్‌కాటన్ జయంతి సందర్భంగా గురువారం రామవరం గ్రామంలోని కెనాల్ వద్ద ఉన్న కాటన్ విగ్రహం వద్ద వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో స్వర్గీయ సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయ అధికారిగా కాటన్ దొర భారతదేశానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత డెల్టా ప్రాంతం అంతా కూడా వ్యవసాయానికి అనుకూలంగా లేని బీడు భూములుగా ఉండేవని వృధాగా పోతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడానికి ధవలేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టి డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు సర్ ఆర్థర్ కాటన్ అని ఆ మహనీయుడు మన మధ్య లేకపోయినా ఆయనను స్మరించుకోవడం మనబాధ్యతఅనిఅన్నారు. ఈ కార్యక్రమం లో రామవరం పిహెచ్‌సి మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, పంచాయతీ పాలక మండల సభ్యులు కర్రి రామచంద్రారెడ్డి, నల్లమిల్లి సంధ్య వెంకటరెడ్డి, లంక అవ్వమ్మ ప్రసాద్ ,వైఎస్ఆర్‌సిపి నాయకులు నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డి (బాబ్జి), కర్రిగాంధీ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ఉద్యోగాలు.. నియామకాల చట్టం ప్రకటించాలని రిలే దీక్షలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా (టీ.ఏ.సి.) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని రిలే నిరాహార దీక్షలు ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆదివాసీ అడ్వకేట్ ఆత్రం నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసి ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టిఎసి) ఏర్పాటు చేయాలని, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని, జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేయాలని, ఆదివాసీ హక్కులు, చట్టాలను పగడ్బందీగా అమలుచేయాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం సిఎం చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆదివాసీలకు వందశాతం ఉద్యోగాలను ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము అని ప్రకటించడంపై ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ, రంపచోడవరం డివిజన్ తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలకు పోడియం పండు దొర, చవలం శుభ కృష్ణ, పండ పవన్, మడకం ప్రసాద్, కారం రామన్నదొర, కుంజం అగ్గిదొర, కత్తుల ఆదిరెడ్డి, ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, మాజీ సర్పంచ్ సోదే వెంకన్న దొర(అబ్బు), సిహెచ్. విద్యాసాగర్, కొమరం కృష్ణ దొర, కారం రంగారావు, కడబాల రాంబాబు, సమర్త కృష్ణ, బొరగం గంగరాజు, శారపు నాగేశ్వరరావు, మిర్తివాడ వీరారెడ్డి, సంజీవరెడ్డి, కారం చిన్ని కృష్ణ, బలిజ చిన్నారెడ్డి, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేకపోయినా కొత్త రేషన్ కార్డులు జారీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కావాలని ప్రభుత్వ నిబంధన విధించడంతో అందరూ చాలా ఇబ్బంది గురవుతున్నార ని దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్రంలో శాసనసభ్యులు కూడా ఈ విషయం వల్ల అందరికీ మ్యారేజ్ సర్టిఫికెట్స్ తీసుకోవడం ఖర్చుతో కూడుకున్న విషయంగా పరిగణించి దీనిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అందులో భాగంగా కొత్త కార్డులు తీసుకునేవారు మ్యారేజ్ సర్టిఫికెట్ దరఖాస్తు తో పొందు పరచవలసిన అవసరం లేదని వీఆర్వో సర్టిపై చేస్తేసరిపోతుందని తెలియజేశారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ కూడా కొత్త కార్డులు జారీ చేస్తుందని టిడిపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రేఖ బుల్లి రాజు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను, క్లస్టర్ కో కన్వీనర్ కొల్లు రామకృష్ణ, దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం 125 మంది రక్తదానం

## –రక్తదానం చేసిన పాడా పీడి ఏ చైత్రవర్షిణి

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తలసేమియా చిన్నారులకోసం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యం లో... పిఠాపురం మండల పరిషత్ కార్యాల యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని పాడా పీడీఅధికారులతో కలిసి ప్రారంభిం చారు. రక్తదాతలతో కలిసి ఆమె కూడా రక్తదానం చేశారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారి ఏచైత్రవర్షిణి ప్రారంభిం చారు. ఈ శిబిరంలో నియోజవర్గ స్థాయి సచివాలయ ఉద్యోగులు,





ప్రజలు,పలువురురాజకీయ ప్రముఖులు, పాడా డైరెక్టర్ ఏ చైత్రవర్షిణి సహా 125 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పరిశీలించారు. తల సేమియా వ్యాధి గ్రస్తులు కోసం రక్త దాతలు రక్తదానం చేయడం ఎంతో శుభ పరిణామం అని, పలువురికి ప్రాణ దాతలుగా రక్తదానం చేసిన వారిని అభినందిం చారు. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ చైత్ర వర్షిణి రక్తదానం చేయడంతో పలువురు ఆమెని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నామకనకారావు, పిఠాపురం తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో చిన్నారావు, పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్.రాజు, వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ వైద్యులు మరియు సిబ్బంది, పాల్గొన్నారు.

# అపర భగీరథుడు సర్ ఆర్థర్

## - ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలను సస్య శ్యామలం చేసిన అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సర్ ఆర్థర్ కాటన్ దొర జయంతి సందర్భంగా స్థానిక రైతు సోదరులు, నీటి సంఘ నాయకులు, కూటమి నాయకులతో కలిసి మండలంలోని, రామవరం గ్రామంలో పంట కాలువను చేరియున్న సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ కు ఉభయగోదావరి, కృష్ణాజిల్లాల ప్రజలు రుణపడి ఉంటారని, ఆయన నిర్మించిన ప్రాజెక్ట్, కాలువల తవ్వకం తదితర నిర్ణయాల వల్ల ఈ ప్రాంతం అన్నపూర్ణకు నిలయంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, రామవరం గ్రామ ఎన్డీఏ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# అభిమాని మ్రొక్కు చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** సంవత్సర క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అఖండ విజయం సాధించాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు కొట్నాల సతీష్ పులగుర్త గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక స్వామికి మొక్కుకోవడం జరిగిందని, తదుపరి అనపర్తి శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్నాల సతీష్ మొక్కుకున్న మొక్కు గురువారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మొక్కు చెల్లించుకున్నారు. కొట్నాల సతీష్ 108 కొబ్బరికాయలను స్వామివారికి కొట్టి తన మొక్కును చెల్లించు కున్నారు. శ్రీ సిద్ది వినాయక స్వామి వారిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం ఎన్డీఏ నాయకులు, పులగుర్త గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో శుభం సినిమా హీరోలు సందడి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేటలో శుభం సినిమా** నటీనటులు గురువారం సందడి చేశారు. సినిమా విడుదలైన సందర్భంగా జగ్గంపేట రావడం జరిగిందని సినీ హీరోలు తెలిపారు. వీరికి నాగేశ్వరథియేటర్ యాజమాన్యం వీరభద్రరావు, సాయిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సినీ హీరోలతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు.

# సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించి పేద కుటుంబాల అభివృద్ధి కోసం పనిచేద్దాం




**-నెలాఖరు నాటికి 2వేల మంది ఎస్‌హెచ్‌జి మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడంలో భాగస్వామ్యం కావాలి**

**-జేసి చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికసాధికారితకై వ్యవసాయ అనుబంధ రంగాల వారీగాకార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్డిఏ, మెప్మా, బ్యాంకర్లతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ...ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలి అనే ముఖ్యమంత్రి సంకల్ప సాధనలో భాగం గా మే నెలాఖరు నాటికి రెండు వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జాయింట్‌కలెక్టర్ సూచించారు. ఈ లక్ష్యం సాధనకై బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా శాఖల ఆధ్వర్యంలో యూనిట్స్ స్థాపన కోసం మండల పరిధిలో లక్ష్యాల్ని నిర్దేశించి నట్లు తెలియచేశారు. వ్యవసాయం రంగంలో జీవనోపాధికి సంబంధించి వ్యవసాయ పరికరాల కొనుగోలు,¯ రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సాహం , ప్రాసెసింగ్, బ్రాండింగ్, నిల్వ , మార్కెటింగ్‌విలువ ఆధారిత జోడింపు లను విస్తృత పరచాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి , డ్రోన్‌ల ప్రోత్సాహం, మిల్లెట్ ఆధారిత వ్యవస్థాపకత విస్తీర్ణాన్ని పెంచడం పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. ఉద్యానవన కార్యకలాపాలు, రక్షిత సాగు,సమగ్ర పంట పద్ధతులు, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటు చేయడం, రైతులలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం కోసం ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక కార్యక్రమాల లో పాల ఉత్పత్తి పెంపు, స్థిరమైన ఆదాయ వనరుల సృష్టిలో భాగంగా డెయిరీ యూనిట్లు, మినీ డెయిరీలు, పశుగ్రాసం పెంపకం తో పాటు క్షేత్ర స్థాయి నుంచి సరైన శిక్షణ అందించవలసి ఉంటుందన్నారు. ఆక్వా కల్చర్ ప్రణాళికలు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద యూనిట్లను ప్రోత్సహించడం, మత్స్య సంపద జీవనోపాధి పెంపుకు అవకాశాల నేపథ్యంలో ఎస్ హెచ్ జి . మహిళలకు సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించాలి అని పేర్కొన్నారు. సెరికల్చర్‌పర్యాటక , చేనేత రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించాలని, అందుకుమద్దతుగా బ్యాంకర్లువిరివిగారుణాలు అందించడం లో ముందుకు రావాలని సూచించారు.

స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు పరిశ్రమలు స్థాపించే విధంగా డిఆర్‌డిఏ, మెప్మా అధికారులు సమర్థవం తంగా పనిచేయాలని సూచించారు. మహిళలను ఎంపిక చేసి బ్యాంకుల్లో రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల ఆఖరికి 2000 మంది పరిశ్రమ స్థాపించే విధంగా రుణాలు మంజూరు చేయా లని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం - డివి ప్రసాద్, డిఆర్‌డిఏపిడి, ఎంవివిఎస్ మూర్తి, సిడ్బి నోడల్ అధికారి టి.శ్రీనివాస రావు, మెప్మా ఏవో, కె.శైలజ, పిడి,ఎ.పి ఎంపీ,ఏ.దుర్గేష్,డిపిఎంలు,బిహేమంత్, ఏ.శ్రీనివాస రావు, ఈ. శ్రీనివాస బాబు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాహనం నడపాలంటే అన్ని పత్రాలు ఉండాల్సిందే..

**- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అన్ని వాహనాలకు సరైన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాల్సిందేనని, వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. పిఠాపురం స్థానిక బంగారమ్మ రావిచెట్టు సెంటర్ (ఉప్పాడ సెంటర్) నందు పట్టణ ఎస్సై వి. మణికుమార్ తో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారులేక పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వారిని గుర్తించి 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లకు చాలానాలు విధించడం అయినదన్నారు. వాహనదారులందరూ డ్రైవింగ్ లైసెన్సులు మరియు వెహికల్ ఇన్సూరెన్స్‌లతో పాటుగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కూడా దగ్గర వుండాలని, డ్రైవింగ్ రానీ, లైసెన్సు లేని వ్యక్తులకు వాహనాలను ఇచ్చిన ఎడల వాహన యజమానులకు కూడా జరిమానా విధించబడునని తెలిపారు.

# క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు 50 క్రీడా శిబిరాలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వేసవి కాలంలో విజ్ఞానంతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా మే 1 నుంచి మే 30 వరకు వివిధ క్రీడాంశాల్లో 50 క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో క్రీడా శిక్షకులకు కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లా క్రీడా సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా క్రీడల్లో ప్రతిభను మెరుగు పరుచుకోవాలన్నారు. శిక్షకులకు రూ.5,000/ విలువ చేసే క్రీడా సామగ్రి, గౌరవ వేతనం రూ.1500/- , ఇతర ఖర్చుల కోసం 500/- అదనపు ఖర్చును వారికి అందజేయడం జరిగిందన్నారు. క్రీడల్లో మెలుకువలు నేర్పుతూ వారి యొక్క భద్రత మరియు ఇతర సదుపాయాలు కల్పించే విధంగా క్యాంపు నిర్వహించాలని తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లాలో 15 క్రీడా అంశాలలో మొత్తం 50 క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా సాధికారిత అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి తెలిపారు. క్రీడల నిర్వహణ కోసం అథ్లెటిక్స్ 2, బాల్ బ్యాట్మెంటన్ 2, బాస్కెట్ బాల్ 8, బాక్సింగ్ 4, చెస్ 1, క్రికెట్ 3, ఫుట్బాల్ 5, హ్యాండ్ బాల్ 2, జూడో 3, కరాటే 3, కబడ్డీ 3, టైక్వాండో 3, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 1, యోగ 4 కిట్ లు అందచేశామన్నారు.

## ప్రతీ పేద కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి సహాయనిధి

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన సుమారు 4 లక్షల రూపాయల చెక్కులను శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్వగృహం నందు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విప్పర్తి రఘువీర్, వాడముదుల సత్యవతి, అంబటి వినయ్ కుమార్, కర్రీ భైరవ స్వామి, బలసడి మల్లికార్జున్ లకు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదుపాయం అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆర్తుల నిరంతర వైద్య సేవ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఉండి అందించు ఆర్థిక సహాయం పేదవర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతుం దని కొండబాబుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాని నాగూర్, గాది శివరామకృష్ణ, మేడిశెట్టి చిన్ని, నర్వ చంద్రశేఖర్, తుమ్మల సునీత తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.1.28 లక్షలు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం అమలాపురంకు చెందిన కంచెర్ల నాగ వీర వెంకట సత్యనారాయణ, సూర్య లక్ష్మి దంపతులు రూ.1,28,000 లు అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## తాడిపూడిలో ఘనంగా బండారు జన్మదిన వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి దాత, శాసన సభ్యుడు బండారు సత్యానంద రావు జన్మదిన వేడుకలు గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాడిపూడి గ్రామంలో టీడీపీ నాయకులు కూసంపూడి రామకృష్ణంరాజు బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బండారు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బండారు సత్యానందరావు జన్మదిన వేడుకల్లో భాగంగా బర్త్‌డే కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముదునూరి రాంబద్ర రాజు, కూసం పూడి రమేష్ రాజు, దండు రాంబాబు, పేరిచర్ల భీమరాజు, బైర్రాజు బంగార్రాజు, ఇందుకూరి ఆదినారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.